గోరక్షణ చట్టం అమలు చేయడంలో విఫలం

గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్



గోగ్రాసం అందజేస్తున్న మహేష్ అగర్వాల్, సమర్పణ్ ప్రతినిధులు

కాచిగూడ: గోరక్షణ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు 1977 చట్టం ప్రకారం గోవధకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో సోమవారం భాగ్యనగర్ గోశాలకు గోగ్రాసం, పశుదాన, మినరల్ మిక్చర్, బెల్లం పంపిణీ చేశారు. గతేడాదిగా గోశాలలకు పశుదానను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గోరక్షణ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జోనల్ చైర్మన్ మహేందర్ గుప్తా, సమర్పణ్ అధ్యక్షురాలు నిర్మలా సంఘీ, దీపక్ షాద్, ప్రేమ్‌చంద్ మునోద్, ప్రతాప్ నారాయణ సంఘీ, ప్రవీణ్ గుప్తా, వినీత కైతాన్, రాజేందర్ కైతాన్, సారిక గుప్తా, నీతా గుప్తా, వందనా సాద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలకు ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందిరాపార్కు వద్ద మాట్లాడుతున్న శివరాత్రి అయిలి మల్లు

కవాడిగూడ: వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివరాత్రి అయిలి మల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి 40 లక్షల జనాభా కలిగిన వడ్డెర సామాజిక వర్గాన్ని విస్మరించడం సరికాదన్నారు. తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వడ్డెర హక్కుల సాధన కోసం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సోమవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయిలి మల్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వడ్డెర కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, ఉపాధ్యక్షుడు పి.మల్లేష్, కార్యదర్శి పి.గండయ్య, వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల యాదయ్య దీక్షకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎత్తరి గణేష్, వరికుప్పల వెంకటేష్, వైస్ చైర్మన్ దేవరాజు, కోశాధికారి జి.కుమార్, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభించడం లేదని భోలక్‌పూర్ మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం ఈయన కాంగ్రెస్ నాయకులతో వెళ్లి జెడ్సీ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వాజిద్‌హుస్సేన్ మాట్లాడుతూ... డివిజన్‌లోని రంగానగర్ కమ్యూనిటీహాల్ నుంచి పద్మశాలికాలనీ వరకు రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మరో పది రోజుల్లో భోలక్‌పూర్‌లో బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే తాజీర్‌నగర్, గుల్షాన్‌నగర్, ఇందిరానగర్, మండీగల్లీ, సిద్ధిక్‌నగర్, బంగ్లాదేశ్ మార్కెట్ ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖరీం, మహ్మద్, ఇమ్రాన్, షారూక్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రెయిన్‌బో అనాథాశ్రమంలో అవగాహన కల్పిస్తున్న రత్నమాల

ముషీరాబాద్: సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ కేంద్ర ల్యాబ్ టెక్నీషియన్ రత్నమాల అన్నారు. సోమవారం ముషీరాబాద్‌లోని రెయిన్‌బో హోం అనాథాశ్రమంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ.. దోమల ద్వారా డెంగీ, మలేరియా, చికూన్ గన్యా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే దోమల బెడదను నివారించవచ్చని పేర్కొన్నారు. అనాథాశ్రమంలో దోమల నివారణ మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ ఏఎన్ఎం విజయ, జీహెచ్ఎంసీ సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల పేద అర్చకులకు ఆర్థికసాయం చేస్తున్నా



అర్చకులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: పేద పురోహితులకు ప్రతినెల ఆర్థికంగా సాయం చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. నియోజకవర్గంలో ఆదాయ, వనరులు లేని ఆలయాల్లో నిత్య పూజాలు చేస్తున్న అర్చకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. కొన్నేళ్లుగా అర్చకులకు తాను ఆర్థికసాయం చేస్తున్నానని తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 11 మంది అర్చకులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయకుమార్‌గౌడ్, పద్మా వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ఘటం ఊరేగింపు



అమ్మవారి ఘటం ఊరేగింపులో పాల్గొన్న ముఠా జైసింహ, నాయకులు

ముషీరాబాద్: ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ముషీరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన కమిటీ నగర నాయకుడు ముఠా జైసింహ అమ్మవారి ఘటానికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు మాట్లాడుతూ... అమ్మవారి ఘటాన్ని ఈనెల 28 వరకు పుర వీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కమిటీ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి, కమిటీ మాజీ చైర్మన్లు రెబ్బరామారావు, సంగిశెట్టి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు డి.శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు జమాల్‌పురి నందు, కాంగ్రెస్ నాయకులు పట్నం నాగభూషణంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు బోనం.. నింబోలిఅడ్డా సిద్ధం

- బోనాల జాతరకు ఏర్పాట్లు పూర్తి
- ఈ నెల 27 నుంచి జాతర షురూ
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు



నింబోలిఅడ్డాలోని మహంకాళి అమ్మవారి ఆలయం. (ఇన్‌సెట్) కొలువుదీరిన మహంకాళి అమ్మవారు

కాచిగూడ: ఆషాఢ మాసంలో పల్లె.. పట్నం బోనాల జాతరతో హోరెత్తుతాయి. డప్పు చప్పుళ్లు.. పోతురాజు విన్యాసాలు.. వేప మండలు.. పూనకాలు.. కోళ్లు.. మేకపోతులు.. తల్లై బోనాలతో గ్రామ దేవతల జాతర వైభవంగా సాగుతోంది. మహిళలు శోభాయాత్రగా తరలి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది తెలంగాణ సాంస్కృతిక వైభవం. గ్రామ దేవతకు నైవేద్యం మరువని ఆచారం.

అతి పురాతనమైన ఆలయం

243 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం నింబోలిఅడ్డాలోని మహంకాళి ఆలయం. ఈ నెల 28వ తేదీన ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 28న జరిగే బోనాల వేడుకలకు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

బోనాల జాతర వివరాలు..

- జూలై 27వ తేదీన సాయంత్రం అమ్మవారి ఘటం ఎదుర్కోళ్లు కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్త రాజేందర్ పటేల్ తెలిపారు.
- 28వ తేదీన ఉదయం 4గంటల నుంచి అర్ధరాత్రి వరకు భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపారు.
- 29వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు పచ్చికుండ కార్యక్రమం, పోతరాజు, గావుపట్టుట, బలిగంప, రంగం ఎక్కి భవిష్యవాణిని అమ్మవారు చెబుతారని తెలిపారు.
- సాయంత్రం 6 గంటలకు అమ్మవారి శోభాయాత్రతో బోనాల ఉత్సవాలు ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు.

లలిత విష్ణు వైభవం గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి: ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సనాతన వేద వాగ్మయ ప్రచారకుడు పురాణపండా శ్రీనివాస్ 'లలితా విష్ణు వైభవం'గ్రంథాన్ని రచించారు. త్యాగరాయ గానసభలో సోమవారం గ్రంథ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కేవీ రమణాచారి హాజరై 'లలితా విష్ణు వైభవం'గ్రంథాన్ని ఆవిష్కరించారు. లలితా విష్ణు వైభవం, నిత్య పారాయణ గ్రంథం ప్రతి ఇంట్లో ఉండాల్సిన గ్రంథమని ఆయన అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి మాట్లాడుతూ... ముషీరాబాద్‌లోని శృంగేరి సరస్వతి దేవాలయంలో 'లలితా విష్ణు వైభవం'గ్రంథాన్ని భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు.

గురు వందన సభ



నల్లకుంట: బాగ్‌అంబర్‌పేటలోని షిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం గురు వందన సభ నిర్వహించింది. ఈ సందర్భంగా సాయిబాబా ట్రస్ట్ పాలకమండలి ప్రతినిధులు వేదపండితులు గండికోట ప్రకాష్ ఘనపాఠి, వనం జితేంద్ర శర్మ ఘనపాఠిలకు నూతన వస్త్రాలు అందజేసి శాలువాతో సన్మానించారు.

సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎట్టయ్య

కాచిగూడ: తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య ఎన్నికయ్యారు. బర్కత్‌పురలోని సిటిజన్ కౌన్సిల్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎట్టయ్యకు కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజ్‌నారాయణ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు.

శుభాకాంక్షలు

నల్లకుంట: తెలంగాణ బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి(టీబీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్‌కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, ప్రచార కార్యదర్శి మంత్రి సునిల్, సీనియర్ జర్నలిస్ట్ అక్కినేపల్లి పురుషోత్తమరావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో అనారోగ్యంతో వ్యక్తి మృతి

కాచిగూడ: రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన ఘటన సోమవారం కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంకు చెందిన సత్యనారాయణ (50) విశాఖపట్నం వెళ్లడానికి కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. రైల్వే స్టేషన్‌లో ఫ్లాట్‌ఫారంపైనే చనిపోయాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓబీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



అంబర్‌పేట తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

అంబర్‌పేట: ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లో బీసీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. మరి ఆరు నెలలు అయినా హామీని ఎందుకు నేరవేర్చడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని తక్షణమే నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం అంబర్‌పేట తహసీల్దార్ వీరాబాయి వినతిపత్రం అందజేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను నేరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వినోద్‌యాదవ్, ప్రధాన కార్యదర్శులు రమేశ్, సి.కృష్ణగౌడ్, కార్పొరేటర్ వై.అమృత, నాయకులు కన్నె రమేశ్‌యాదవ్, భూషణ్ చారి, అజయ్‌కుమార్, రవీందర్‌గౌడ్, చూక్క జగన్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి: ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ ప్రతి ఏటా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ప్రముఖులకు అవార్డుల ప్రదానోత్సవం చేస్తారు. అందులో భాగంగా సోమవారం అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నటుల్ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.విజయకుమార్ తెలిపారు. విద్య, వైద్యం, నృత్యం, సాహిత్యం, ఆధ్యాత్మికం, క్రీడ, సమాజ సేవ చేసే వారికి అవార్డులు ప్రదానం చేస్తారన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఫోన్ నం.93913 79903లో సంప్రదించాలని కోరారు.

బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఓబీసీల సంక్షేమానికి రూ.లక్ష కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదన్నారు. బడ్జెట్ కూడా కేటాయించకుండా పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీ అని చెప్పుకుంటున్న ప్రధానమంత్రి బీసీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేపట్టి రిజర్వేషన్లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, లక్ష్మణ్, ఉదయ్, నీలం వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకరించిన ఫీవర్ ఆస్పత్రి సిబ్బందికి ధన్యవాదాలు

సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్



నల్లకుంట: నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొ. డాక్టర్ కె.శంకర్‌ను జనగామ మెడికల్ కళాలకు బదిలీ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం వదిలీ అయిన ముగ్గురు ఆస్పత్రి నుంచి రిలీవయ్యారు. సూపరింటెండెంట్‌తో పాటు ఇద్దరు ప్రొఫెసర్లు డాక్టర్ కొండల్‌రెడ్డి, అనిల్‌కుమాలను కూడా బదిలీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. జనగామ మెడికల్ కళాశాలలో రిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఫీవర్‌లో ఆర్ఎంవో, ఐపీఎం డైరెక్టర్‌గా, సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన తనకు అన్ని విధాలుగా సహకారం అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను ఎక్కడ ఉన్నా వైద్య విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపైనే దృష్టి సారిస్తానని చెప్పారు.

ప్రభుత్వం జీవో.15ను పునరుద్ధరించాలి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ డిమాండ్

కాచిగూడ: ముదిరాజ్‌ల ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలుసుకుని వారి అభివృద్ధి, సంక్షేమానికి వైఎస్సార్ హయాంలో ఇచ్చిన జీవో.15ను పునరుద్ధరించాలని ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ముదిరాజ్ సామాజికవర్గాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏ గ్రూపులోకి మార్చాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నగర అధ్యక్షుడు టి.సురేందర్ ముదిరాజ్, వెంకటేశ్వర్ ముదిరాజ్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు జీవో.15ను పునరుద్ధరించాలన్నారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీకి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. చెరువు, కుంటలు, మత్స్య సంపదపై తెనుగు, ముత్తరాశి, ముదిరాజ్, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కు ఉండే విధంగా చూడాలన్నారు.

- మత్స్య సొసైటీల్లో సభ్యత్వం సరళీకృతం చేసే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మత్స్యకారులు అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు మంజూరు చేసి 75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలన్నారు. 'తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు'ను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలన్నారు. ముదిరాజ్‌లకు కేటాయించిన అసైన్డ్ భూములను పునరుద్ధరణ చేసి పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని అన్నారు. చేనేత కార్మికులు, గౌడ కులస్తులకు ఇచ్చినట్లుగానే ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ ఇవ్వాలన్నారు. మత్స్యకార సహకార సంఘాలు 6000లకు పైగా ఉన్న అన్ని సొసైటీలకు 100 శాతం ఉచిత చేప పిల్లల పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ ముదిరాజ్, సదా ముదిరాజ్, ఎ.శంకర్, రాజయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పిస్తున్న రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నగర ప్రతినిధులు

సత్తాచాటిన 'అంబేడ్కర్'ఎన్‌సీసీ విద్యార్థులు



తల్ సైనిక్ ఇంటర్ గ్రూప్ కాంపిటిషన్‌లో ప్రతిభచాటిన అంబేడ్కర్ విద్యాసంస్థల విద్యార్థులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తల్ సైనిక్ ఇంటర్ గ్రూప్ కాంపిటిషన్‌లో బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. హైదరాబాద్ గ్రూప్ నుంచి 15మంది ఎన్‌సీసీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని విద్యాసంస్థల చైర్మన్ వివేక్‌వెంకటస్వామి, కార్యదర్శి వినోద్ అన్నారు. తెలంగాణ బెటాలియన్ నుంచి పోటీ చేసిన తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ కూడా సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి వంశీసాగర్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచినట్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ ప్రసన్ననాథ్‌తో పాటు పలువురు బెటాలియన్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

అమ్మవారి ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించాలి



ఆలయంపైకి వచ్చిన చెట్ల కొమ్మలను చూపిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

కవాడిగూడ: ఆషాఢ మాసం బోనాలను పురస్కరించుకోని ఆలయాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని అన్ని అమ్మవారి దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జ్యోతినగర్‌లోని రత్నాల మైసమ్మ దేవాలయంతో పాటు పలు ఆలయాలను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఆలయాలకు వెళ్లే దారుల్లో ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, విద్యుత్ వైర్లపై పడుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. ప్రతి గల్లీలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమళ్‌కుమార్, ప్రభాకర్, రమేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కావొద్దు

ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ. శ్రీరామ్‌వెంకటేష్



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలు పెంచుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ. శ్రీరామ్‌వెంకటేష్ అన్నారు. అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రవిష్ట–2కె24 కార్యక్రమాన్ని సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యామండలి కార్యదర్శి మాట్లాడుతూ... నిరంతరం సబ్జెక్టులపై పట్టు సాధించేలా కృషి చేయాలన్నారు. సెల్‌ఫోన్లకు బానిసలు కావొద్దని సూచించారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శైలజ అక్కల, రామకృష్ణ, ప్రతినిధి బ్రహ్మచారి సత్యచైతన్య స్వామిజీ, విద్యాసంస్థల అధ్యక్షుడు ఎం.జ్ఞానేశ్వరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో వందలాది మందికి ఈ పథకం చేయూతనిచ్చామని ఆయన వెల్లడించారు. సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద 10మందికి మంజూరైన రూ.3.82లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.పద్మా వెంకట్‌రెడ్డి, విజయకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి: చిక్కడపల్లిలోని మహిళా భవన్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్, నీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మెషిన్ కేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ ఎ.పావని, 320 హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మనోహర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఉచిత కుట్టుమెషిన్ శిక్షణ ద్వారా మహిళలు ఉపాధి పొందుతున్నారని అన్నారు. లయన్ కల్లూరి శ్రీనివాస్ సేవాభవంతో జన్మదినం సందర్భంగా 10 కుట్టు మెషిన్లను అందించడం అభినందనీయం అన్నారు. గవర్నర్ మనోహర్‌రాజు ఉచిత శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.వినయ్‌కుమార్, గంపా నాగేశ్వర్‌రావు, గణేశ్, సతీష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి



ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: కాలనీల్లో అంతర్గత రోడ్లు, పార్కుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం సీఈ కాలనీలో ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కాలనీల అభివృద్ధిపై ఆమె సమావేశాన్ని నిర్వహించారు. కాలనీలో ఉన్న పార్కుల్లో చిన్నారులు ఆడుకునేందుకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతర్గత రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పేర్రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, సీఈ కాలనీ సెక్రటరీ వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చిక్కడపల్లి: జవహర్‌నగర్‌లోని వరాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతిపూజ, నవగ్రహపూజ, కలశపూజ నిర్వహించారు. చండీ హోమం, కుంకుమ పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కనకరాజుయాదవ్, చైర్మన్ నిరంజన్, కోశాధికారి రాములు, ప్రధాన కార్యదర్శి యేసురత్నం, ఉపాధ్యక్షుడు సీహెచ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.